


"మన దేఊరు బాబూ?"

చదువుతున్న సినీమా పత్రికలోనుంచి తలెత్తి చూశాడు వేణు. ఎదురుగా బల్లమీద కూర్చున్న ముసలాయన ముఖంలోకి ఓ క్షణం చూసి, మళ్ళీ పత్రిక ముఖానికి అడ్డం పెట్టుకున్నాడు.

"మన దేఊరు బాబూ?" మళ్ళీ అదే ప్రశ్న.

వేణుకు వళ్ళు మండింది.

వెధవ ప్రశ్నా వీడూనూ! మనది ఏ ఊరట! మనది అంటే....తనదీ నాదీ అనా? మర్యాద ఏడుస్తున్నాడు. ఎవరే ఊరు పోతే అతనికెందుకో?

"నిన్నే బాబూ!"

"నన్నేనా?" తననేనని తెలిసీ అన్నాడు వేణు.

"అవునబ్బాయ్! ఏ ఊరు మనది?"

"బాబూ! అబ్బాయ్! అబ్బనిజంగా ఈ ముసలాళ్ళు...." మనసులో అనుకుంటూ "గుంటూరు!" అన్నాడు వేణు.

"అంటే? స్వగ్రామం గుంటూరేనా." జేబులోనుంచి పొడుం డబ్బీ తీసి మూత తీస్తూ అడిగాడు.

"గుంటూరు దగ్గరే లెండి!" విసుగ్గా అన్నాడు వేణు.

ముసలాయన ముక్కు పొడుం జర్రున పీల్చాడు. అరచేత్తో ముక్కు రుద్దుకుంటూ "చేబ్రోలా?" అన్నాడు.

"కాదు బ్రాహ్మణకోడూరు!"

"ఓహో అలాగా? ఇంటిపేరూ?"

చచ్చాం! ఈ ముసలాడు తన వంశ వృక్షమంతా కూకటివేళ్ళతోసహా లాగి కాని వదిలేలా లేడు.

"ఇంటి పేరేమన్నావూ!"

ఇంకా తను అనందే? ముసలాడు అఖండుడు లాగున్నాడు. ఆవలిస్తే పేగులు లెక్కపెట్టేవాళ్ళుంటా రంటారు. ఇతను ఆవలించకుండానే పేగులు లెక్కపెట్టేలా ఉన్నాడు.

వేణు ఇంటి పేరూ, తండ్రి పేరూ, తాత పేరూ గబగబా చెప్పేసి ఇక చాలా అన్నట్టు ముసలాయన ముఖంలోకి చూశాడు.

"సరి! సరి! అట్టా చెప్పు!" ముసలాయన పళ్ళన్నీ కన్పించేలా నవ్వాడు ఆనందంగా!

ఎందుకో అంత ఆనందం! బండి వచ్చేదాకా ఈ ముసలాడి ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిందేనా? వైటింగ్ రూంలోకి వచ్చినవాడు తన మానాన తను కూర్చుని చావకూడదూ? మరీ అంతతోచకపోతే ఏ గంటల పంచాంగమో, కుశల కుచ్చమ్మ కథల పుస్తకమో చదువుకోకూడదూ? అదీ కాకపోతే మరో ఇరవై పైసల ముక్కుపొడుం కొనుక్కుని ఎంచక్కా పీలుస్తూ ఏడిస్తే పోలా? ఇలా ఎదుటివాళ్ళ ప్రాణాలు తోడెయ్యకపోతే!

"ముందు గుంటూరన్నావ్? గుంటూర్లో చదువుతున్నావా నాయనా? ఏం చదువుతున్నావ్?" అంటూ బల్ల పక్కన తన బట్టల సంచి ఉందో లేదోనని ఓసారి వంగి చూసుకున్నాడు.

"గుంటూర్లోనే చదివాను! మొన్న మార్చిలో బి. ఏ. లో గ్రూప్ పోయింది."

"సంతోషం నాయనా సంతోషం!"

వేణుకు అరికాలి మంట నెత్తికెక్కింది. సంతోషమా! తను పరీక్ష తప్పడం అతనికి సంతోషాన్ని కలిగిస్తుందా?

"మీ నాన్న అదృష్టవంతుడు! అందగాడివి! బి. ఏ. పరీక్ష పాసయ్యావు!"

"కాదండీ....తప్పాను...."

"తెలివి కలవాడివి. మర్యాదా మన్ననా తెలిసినవాడివి! ఇంతమంది కుర్రాళ్ళను చూశాగాని, నీ ముఖంలోవున్న తేజస్సు నా కెవరిముఖంలోనూ కన్పించలేదంటే నమ్ము!" అంటూ ముసలాయన మరోసారి పొడుం దట్టించాడు. కళ్ళు ఎర్రబడ్డాయి.

తనేమో అనుకున్నాడు! కాని! పాపం! ముసలాయన మంచివాడే! కొందరు ఆప్యాయతతో అవీ ఇవీ అడుగుతారు! అదో అలవాటు!

"ఇంతకీ మీ పేరు చెప్పారు కాదు?"

"కనకయ్య! మాది గోదావరి జిల్లా!" ముక్కుపొడుం ఎగపీల్చి ముక్కు తుడుచుకుంటూ "వెధవది! నాసిరకం! చేబ్రోలుదవి

వాసిరెడ్డి సీతాదేవి

చెప్పి చేకూరుది ఇచ్చాడు. తుల ఏభై పైసలు! అన్నట్టు మర్చి పోయాను....మీరు అన్నదమ్ములు తమంది అన్నావూ?"

ఏదీ తను అనందే!

"నేను ఒక్కణ్ణే!" అన్నాడు వే .

"అక్కా చెల్లెళ్ళూ?

"లేరండీ!" ధూత్! ఈ ముస డికి ఇదో జబ్బులా ఉంది. చెప్పినకొద్దీ ఆరాలు తీస్తున్నాడు!

"అయితేనేం? రత్నంలాటివాడి న త్తగుల్లలు ఎన్నుంటేనేం? మీ అమ్మా నాన్నా అదృష్టవంతులు

వేణు హృదయం డన్‌లప్ ట్యూ లోకి గాలి కొట్టినట్టు ఉబికింది.

"ఆ స్తిపాస్తులు ఏమాత్రం?" కయ్య ముఖమంతా కళ్ళు చేసు కొని ముందుకు వంగి కుతూహలం అడిగాడు.

అమ్మ ముసలాడూ! ఎంత తెలి గా తీగలాగుతున్నాడూ? అసలు సంగతి ఇప్పుడు తనకు అర్థం అయింది. డొంక తిరుగుడుగా మాట్లాడకపోతే ఆ అడిగేదేదో సూ గా అడక్కూడదూ?

"ఆ స్తిపాస్తులు బాగానే ఉన్నాయ్ నా కింకా పెళ్ళికూడా కాలేదు లెండి!" అన్నాడు వేణు 'ఇదే నీకు కావాల్సింది?' అన్నట్టు చూస్తూ.

కనకయ్య ముఖం చిన్నబుచ్చు న్నాడు.

"ఏదో పెద్దవాణ్ణి! తప్పు ంచుకోకు నాయనా! నిన్ను చూస్తుంటే నాకేదో ప్రాణం లేచివ నట్టయింది." నసిగాడు ముస లాయన.

కనకయ్య ముఖం చూస్తుంటే ుకు జాలివేసింది.

కనకయ్యకు, పెళ్ళీడు వచ్చిన ఆడపిల్ల ఉందేమో? ఏదో పెద్ద వాడు! సమాధానాలు చెప్తే ఇంత ోకే తనకు పోయేదేముంది? తను కనకయ్య కూతుర్ని చేసుకో తున్నాడా ఏమన్నానా?

"నా చిన్నప్పుడు...."

కనకయ్య కంఠం వేణు ఆలో నల్ని చిందరవందర చేసింది.

"నా చిన్నప్పుడెప్పుడో ఒకస మా నాన్నగారితో కలిసి మీ ఊరు వచ్చాను. మీ తాతకు-ధర్మ త-దానకర్ణుడూ-అనే పేరుంది. మీ తాతగారు కట్టించిన దేవాలయ - ధర్మాసుపత్రి - గురించి మా నాన్నగారు చెబుతూ ఉండేవారు. మీ తాతగారు 'దేహీ' అన్న వాడికి లేదన లేదట. ఆయన చేతికి ముకలేదట!"

వేణు హృదయం కవ్వంపెట్టి చి కినట్టు అయింది. మనసు వెన్న ముద్దే అయింది.

"కనకయ్యగారూ....అసలు మీ ఊరూ!"

"పెదపాడు. ఏలూరులో దిగి న ుగుమైళ్ళు పోవాలి!"

"అయితే ఎక్స్‌ప్రెస్‌లో నాతో వస్తారన్నమాట!"

"ఏమో నాయనా! నా జీవితమ ఇలా అయిపోయింది. మాదీ ఒకప్పుడు బాగా బతికిన కుటుంబ ! ఇప్పుడు పూర్తిగా చితికి పోయాము. దమ్మిడీ వచ్చేమార్గం క బడటంలేదు. ముగ్గురు పిల్లలు. రోగిష్టి భార్య!"

పాపం! కనకయ్య బతికి చె వాడు! జాలిగా అనుకున్నాడు వేణు.

"ఏమిటో నాయనా మరీ వెధవ తుకై పోయింది. ఇరుసు అరిగి పోయిన బండి. ఇంకెంత కాలం న స్తుందో?" కనకయ్య కళ్ళలో నీరు చిమ్మింది.

"ఇంతకీ ఏ ఊరు వెళ్తున్నావో చెప్పావేకాదు నాయనా!"

"ఏలూర్లో దిగి. నాయుడిగూడెం వెళ్ళా లండీ! ఇంతకుముందు ఆ ఊరు చూడలేదు. ఏలూరుకు ఆరు మైళ్ళుందట!"

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విలేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి ఔతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విలేపనము. 108 దేశాలలో వైద్యు లందరూ శిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తాయి-మలవిసర్జనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముందు శస్త్రచికిత్స అవసర ముండదు!

3627 TG

"ఓహో! గూడెమేనా? మా పెదపా ఁకు ఓ మైలుంటుంది. ఏలూరునుంచి బసు ంది. వంతెన దగ్గిర దిగి మా ఊరిమీ గానే పోవాలి!"

"గూడెందాకా బస్ పోదా?"

"వేసవికాలం అయితే పో ంది. ఇప్పుడు కాలువలు వదిలారు. పె పా డివతలే బస్ ఆగిపోతుంది. అదె టం మర్చాను ఎవరింటికెళ్ళాలి?"

"శివయ్యగారింటికి!" ము పి ము గా నవ్వుతూ అన్నాడు వేణు.

ఈసారి ముసలాడు అటునుంచి నరు క్కొస్తున్నాడు అనుకున్నాడు మనసులో.

"వరి! వరి! అట్లాచెప్పు! శివ య్యగా రింటికా? వారి పెద్దమ్మాయికి సంబ ాలు వెతుకుతున్నారటగా?" వేణు కళ్ళలో ో్న వెదుకుతూ అన్నాడు కనకయ్య.

"పిల్లను చూట్టానికేనా? ఒక డివే వెళ్తున్నావేం నాయనా!" మళ్ళీ ముసల యన అన్నాడు.

"నేను పిల్లను చూడబోతుంటే నీ ందు కయ్యా అంత దిగులు" అనాలనిపి ంది వేణుకు.

"అందుకు కాదులెండి. శివయ్యగారి అన్న కొడుకు నా క్లాస్‌మేట్! చూడటానికి వెళ్తున్నా!" అన్నాడు వేణు. కనకయ్యనమ్మ దని తెలుసు.

"చాల్లే వోయ్! నన్ను పిచ్చాణ్ణి చేసి ఆడి స్తున్నావ్!"

'నువ్వా బాబూ పిచ్చాడివి?' అనుకుంటూ కనకయ్యను పరిశీలనగా చూశాడు వేణు.

మురికిపట్టి, అక్కడక్కడా చినుగులు పట్టిన చొక్కా, చాలీచాలని నీరుకావి ధోవతి, మాసిన గడ్డం, లోతుకుపోయిన కళ్ళు, వింత భయాలతో చెదురుతున్నట్టున్న చూపులూ, నిజంగా పిచ్చివాడిలాగే కన్పిస్తు న్నాడు.

పిచ్చివాడెవడూ చస్తే తనకు పిచ్చి అని ఒప్పుకోడు! అలా ఒప్పుకుంటే వాడికి పిచ్చే వున్నట్టు కాదు. మంచివాడు పిచ్చి వాడినని చెప్పుకోవడం పిచ్చికాదు. పిచ్చి వాడు తనకు పిచ్చి లేదని చెప్పడమే పిచ్చి. తన పిచ్చి తనకు తెలిస్తే ఇంకేం పిచ్చి?

కనకయ్య గురించీ, పిచ్చి గురించీ ఆలో చిస్తూ వుంటే తనకు పిచ్చి పట్టేట్టుంది.

"శివయ్య కూతురు అదృష్టవంతురాలు!" కనకయ్య చిన్నగా తనకు తనే చెప్పుకుంటు న్నట్టు, వేణుకు విన్పించేలా అన్నాడు.

"అయ్యా బండి వస్తోంది." కూలీ లోప లకు వచ్చాడు.

వేణు సూట్‌కేసు కూలీకిచ్చి "పదండి! వెళ్దాం!" అన్నాడు కనకయ్యతో.

కనకయ్య సంచి తీసుకుని వేణు వెనకే మౌనంగా నడిచాడు.

రైలు ప్లాట్‌ఫారంమీద ఆగింది.

"చూడు నాయనా ఒక్క సహాయం చెయ్యాలి!"

వేణు గిర్రున వెనక్కి తిరిగి చూశాడు. ఏమిటా సహాయం? టికెట్ కొనడానికి డబ్బు లేదా ఏం కర్మ!

"ఏమిటది? తొందరగా చెప్పండి. టైం లేదు."

"అంత పెద్ద పనేంకాదు బాబూ! ఇదిగో ఈ ఉత్తరం తీసుకెళ్ళి మాఅమ్మాయికివ్వాలి."

"నేనా? నాకెల్లా వీలవుతుంది!"

"అలా అంటే కాదు నాయనా! మాఊరు నుంచే నువ్వు వెళ్ళాలి!"


దీపావళి శుభాకాంక్షలతో....

సరికొత్త డిజైన్లలో

బాంబే డయింగ్ మరియు గ్వాలియర్ సూటింగ్స్

ఇంకా మావద్ద

పాలియెస్టర్ చీరలు, షర్టింగ్స్ మరియు డెనిమ్, డ్రస్ ప్రింట్స్, బెడ్‌షీట్స్....

మిల్లువారు నిర్ణయించిన ధరలకు విక్రయించబడును

# న్యూటెక్స్ షోరూం

బ్రాడీపేట, 3వ లైను; గుంటూరు-2.

ఫోన్ : 22374

"మీరీ బండిలో రావడం లేదా?"

"లేదు నాయనా! నాకు వేరే పని ఉం ."

వేణు పెట్టెలోకి ఎక్కి తలుపు ద ర నిల్చుని కనకయ్య ముఖంలోకి చూశా . దీనాతిదీనంగా ఉన్న కనకయ్య ము ం చూస్తుంటే వేణు మనసు మెత్తబడింది.

కనకయ్య కళ్ళలో నీళ్ళు చిమ్మినై. ని గుంటలు నిండి ఎండిపోయిన బుగ్గలమీ గా జారడానికి సిద్ధంగా ఉన్నాయి.

వేణు యాంత్రికంగా చెయ్యిచాపి ఉత్త ం అందుకున్నాడు.

రైలు కదిలింది.

వేణు దృష్టికి కనకయ్య దూర దూరం . మసక మసకగా కన్పిస్తో చివరకు ప్లా ఫారం మీదున్న జనంలో మాయమయాడ .

రైలు వేగంగా పోతూవుంది రొదచేస్తు గాలి రయ్యిన కిటికీనుంచి పెట్టెలోకి దూ కొస్తోంది. వాలిపోతున్న సూర్యకిరణా వేణు చంపల్ని చుర్రుమనిపిస్తున్నాయి.

కనకయ్యను గురించి ఆలోచిస్తూ కూరు న్నాడు వేణు.

కిటికీలోనుంచి చూస్తూవుంటే, నారింజ తోటలూ, నిమ్మతోటలూ, అరటితోటలూ, కృష్ణ నీటితో తడుస్తున్న దుక్కి దున్నిన పొలాలూ, వలయాకారంలో తిరుగుతూ వెనక్కు పరిగెత్తుతున్నాయి.

కనకయ్య వింతమనిషి! ఎందు కంతగా బాధపడ్డాడు? తననెందు కన్ని ఆరాలు తీశాడు? తీరా బండివచ్చాక వేరే పని ఉందన్నాడేం?

ఈ ఉత్తరం....కనకయ్యా....కనకయ్య కూతురా?

ఎవరా కనకయ్యా? ఏమా కథ? వేణు ఆలోచనలు పంచతంత్ర కథల ధోరణిలో సాగినై!

ఎక్స్‌ప్రెస్ ఏలూరు స్టేషన్‌లో ఆగినా వేణు బుర్రలో ఆలోచనలు మాత్రం ఇంకా పరుగులు తీస్తూనే ఉన్నాయ్!

రైలుదిగి వేణు బస్‌స్టాండుకు వచ్చాడు. ఇంకా బస్ రాలేదు. పక్కనేవున్న కాఫీ హోటల్లోకి వెళ్ళి కూర్చున్నాడు.

బస్‌దిగి రాత్రిపూట మైలుదూరం నడవాలి. పైగా కనకయ్య ఇదో పని తన నెత్తిన పెట్టాడు. అర్ధరాత్రి పూట కనకయ్య ఇల్లు వెదుక్కుంటూ ఎవడెళ్తాడు? తెల్లవారి కవర్లోపెట్టి అడ్రసురాస్తే అదేపోతుంది.

అన్నట్టు ఆ ఉత్తరంలో ఏం రాశాడో? చూడటం మర్యాదకాదు. ఒకళ్ళ ఉత్తరం చదవడం తప్పు! ఏం రాశాడో? ఇప్పుడు తను ఆ ఉత్తరం చూపినా ఎవడు చూడొచ్చాడు? వేణు మనసు ఉండబట్టలేదు.

ఉత్తరం మడత విప్పుతూ ఉంటే వేణు మెదడులో ఓ బుల్లి ఆలోచన మెరుపులా మెరిసింది.

తన చిన్నప్పుడు తాతయ్య చెప్పిన కథలో....రాజుగారిని వల్లో వేసుకొన్న ఓ మాయలమారి, తన సవితికొడుకు (యువరాజు)ను-తలనొప్పి మందుకోసం దేశాంతరాలు పంపించడం-వాడు సప్త సముద్రాలూ దాటివెళ్ళి-మంత్రాల మర్రికింద కాపరంచేసే ఆమె పెద్దక్కకు ఆ ఉత్తరం అందజెయ్యడం-ఈ ఉత్తరం తెచ్చిన చిన్నవాణ్ని పచ్చడికింద నంజుకోమని రాయడం గుర్తొచ్చింది.

వేణు ముసి ముసిగా నవ్వుకున్నాడు. ఉత్తరం విప్పి చదవసాగాడు.


*With the best compl. nents from :*

**VIJAYA KRISHNA SUPER BAZAAR**

(Unit of ijayawada Co-operative Central Stores Ltd.,)

**VIJAYAWADA - 520 002**

Telegrams : 'SUPERBAZAAR'

Phones : Office : 75713; Super Bazaar : 75313

Suppliers of all essei ial commodities to public and weaker Sections, Government Hospitals, Jails, Hostels a d Several other Quasi-Government Departments.

BUSINESS DATA

| Year | Membership | Share Capital Rs. | Purchases Rs. | Sales Rs. |
|---|---|---|---|---|
| 1972-73 | 7,249 | 4,01,320 | 1,47,34,191 | 1,53,55,352 |
| 1973-74 | 9,479 | 4,26,101 | 3,02,28,893 | 3,22,00,512 |
| 1974-75 | 12,987 | 4,69,303 | 3,68,84,150 | 4,08,69,298 |
| 1975-76 | 14,230 | 3,63,729 | 2,08,83 183 | 2,38,91,653 |
| 1976-77 | 15,579 | 5,74,842 | 2 49,39,178 | 2,88,98,847 |

Dealers in Imported nd Confiscated Foreign Goods

OTHER RETAIL OUTLETS

| | |
|---|---|
| Mini Super Ba aars ... ... ... | 4 |
| Depots ... ... ... ... | 77 |
| Depots at Indu trial Area ... ... ... | 8 |
| Sales Counters in Super Bazaar ... ... | 55 |

K. SURYA RAO,
*Managing Director.*

K. LAKSHMINARAYANA,
*D.R.O./Chairman.*

"చిరంజీవి శకుంతలకు,

మీ నాన్న దీవించి వ్రాయునది.

నాకు జీవితంమీద విరక్తి కలిగింది. భార్యా బిడ్డల్ని పోషించలేని నా బతుకుమీద నాకే అసహ్యం వేస్తూ ఉంది. ఒకనాడు పువ్వులమ్మిన ఊళ్ళోనే కట్టెలు అమ్ముకొని బతకలేను. ఒకవేళ ఆత్మను చంపుకొన్నా సహాయం చేసేవాడు కన్పించడం లేదు. మీకు తిండిపెట్టలేని అసమర్థుణ్ని. నీకు కట్నం ఇచ్చి పెళ్ళిం చెయ్యగలనా? మంచాన పడిన మీ అమ్మకు సరైన మందూ—మాకూ ఇప్పించలేకపోయాను. దానికి ప్రత్యేకంగా జబ్బేమీలేదు. సరైన తిండి లేకపోవడమే! ఉన్న కాస్తా మీకూ నాకూ పెట్టి తను పొట్ట కాల్చుకొనేది. సాంబును బడికి పంపించి చదివించే తాహతు కూడా లేదు. మూడు సంవత్సరాలుగా కాళ్ళకు బలపం కట్టుకు తిరిగి కూడా నీకు పెళ్ళి చెయ్యలేకపోయాను. ఈ మానసిక సంక్షోభాన్ని ఇంక భరించలేను. మృత్యుదేవత మాత్రమే నాకు శాంతిని ఇవ్వగలదు.

ఏమేమో చెయ్యాలని ఇల్లు విడిచి వచ్చాను. ఏమీ చెయ్యలేకపోయాను. నా ముఖం మళ్ళీ మీకు చూపించలేను. అందుకే శాశ్వతంగా వెళ్ళిపోతున్నాను. ఈ వార్త మీ అమ్మకు చెప్పక. గుండె పగిలి చచ్చిపోతుంది. అభం శుభం తెలియని తమ్ముడికీ, చెల్లెలికీ కూడా చెప్పకు. తల్లీ నీ భుజాలమీద వాళ్ళ భారాన్ని వేసి వెళ్ళిపోతున్నాను.

చిట్టితల్లీ! నన్ను క్షమిస్తావు గదూ? నువ్వు నా బంగారు తల్లివి. నన్ను క్షమిస్తావని నాకు తెలుసు.

ఇట్లు
మీ నాన్న"

వేణుకళ్ళలో నీరు తిరిగింది. ఉత్తరంలోని ఆఖరి పంక్తులు అలికినట్టు కన్పించాయి. వణుకుతున్న చేతులతో ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాడు.

వేణుగుండె బరువుగావుంది. అలిసిపోయిన వాడిలా బస్‌లో సీటుకు చేరబడి కూర్చున్నాడు.

ఎంతదారుణం! పాపం! కనకయ్య! తనెంత నీచంగా ఊహించాడు! అతని దయనీయ స్థితిని పరిహాసం చేశాడు. కడుపులో కాలుతున్నా తను కాఫీ ఇప్పిస్తానంటే తిరస్కరించిన ఆత్మాభిమాని. కోరలుచాచి సమీపిస్తున్న మృత్యువును చూస్తూకూడా యెంత తాపీగా మాట్లాడాడు!

విషాన్ని మింగుతూ అమృతాన్ని వర్షించగల మనుషులు ఈ లోకంలో యింకా వున్నారు.

ఈ దారుణవార్తను తను కనకయ్య కూతురికి ఎలా అందించగలడు!

అంత మనోధైర్యం తనకుందా? కన్నీళ్లు చూస్తే తను భరించలేడు. కనకయ్య వుత్తరం ఇస్తూ చూపిన చూపులు ఇంకా తన గుండెలకు గుచ్చుకొంటూనే వున్నాయి.


## వినికిడి సమస్యా



మా డాక్టరుగారిని మరియు శ్రవణసాధన సలహాదారును సంప్రదించి, మీ బధిరత్వానికి తగిన పరికరమును అధునాతన ఆర్పి - ఓటికన్ ట్రాన్సిస్టరైజుడు శ్రవణ సాధనములు పనిచేయు విధానమును ప్రత్యక్షంగా పరిశీలించండి. వివిధ రకముల శ్రవణ సాధనములు లభించును. హియరింగ్ ఎయిడ్ కొనేవారికి ఆడియోమీటర్ పరీక్ష ఉచితంగా చేయబడును. మా సలహాదారుని ద్వారా మీ ఆర్డర్ బుక్ చేసుకొనవచ్చును.

సంప్రదించు వేళలు :

ఉ॥ 9 నుండి మ॥ 1 గం॥ :: మ॥ 2 నుండి సా॥ 6 గం॥

ఆఖరి రోజు మ॥ 1 గం॥ వరకు మాత్రం

| | | | | |
|---|---|---|---|---|
| తిరుపతి | : | భీమాస్ లాడ్జి ఎనెక్సీ, రైల్వేస్టేషన్ వద్ద | నవంబరు | 7, 8 |
| కడప | : | హోటల్ ప్రతాప్, రైల్వేస్టేషన్ రోడ్ | ,, | 9, 10 |
| కర్నూలు | : | వెంకటేశ్వరా హోటల్, నియర్ బస్‌స్టాండ్ ఫోర్ట్ | ,, | 11, 12 |
| హైదరాబాదు | : | బృందావన్ హోటల్, నాంపల్లి స్టేషన్ రోడ్ | ,, | 13, 14 |
| శ్రీకాకుళం | : | శ్రీనివాస లాడ్జి ట్రంక్ రోడ్ | ,, | 16, 17 |
| విజయనగరం | : | అప్సర లాడ్జి, ఎం. జి. రోడ్ | ,, | 18, 19 |
| విశాఖపట్టణం | : | లాడ్జి బృందావన్, డాబా గార్డెన్స్ | ,, | 20, 21 |
| కాకినాడ | : | ద్వారక లంచ్ హోం | ,, | 22, 23 |
| రాజమండ్రి | : | శాంతినివాస్, మెయిన్ రోడ్ | ,, | 24, 25 |

**HEARING AID CENTRE**
13/5, Sivagnanam Road, T. Nagar, Madras-600 017
Phone : 440 75 (H.O. Post Box No. 9122, BOMBAY-400 025)

వెన్నెలా మంచులా కురుస్తోంది.

పెద్దబజారు-లైబ్రరీ-పక్క సందు మలుపు తిరిగి ఒక ఇంటిముందు నిల్చున్నాడు వేణు.

"కనకయ్య గారిల్లేదండీ!" ఎదురుగా వస్తోన్న అతన్ని ఆపి అడిగాడు.

"అదుగో! ఆ మొండిగోడల ప్రహరీ ఉంది చూడండి! అదే ఇల్లు."

మొండిగోడల ప్రహరీ ఇంటి ముందు కొచ్చి నిల్చున్నాడు.

పాతవడ్డ పెంకుటిల్లు.గోడల సున్నం రాలి కుప్పలుకుప్పలుగా పడివుంది.

ఏమని పిలవాలి? ఎవర్ని పిలవాలి?

"కనకయ్యగారూ! కనకయ్యగారూ!" తలుపు తట్టాడు.

తనెవర్ని పిలుస్తున్నాడు? ఇంకెక్కడి కనకయ్య? ఈపాటికి ఈ లోకాన్ని వదిలేసి ఉంటాడు. ఇంకేం పలుకుతాడు.

లోపల అడుగుల శబ్దం! లాంతరు వెలుగు తలుపు సందుల్లోనుంచి ముందుకు వస్తోంది.

శకుంతల వస్తున్నట్టుంది. ఆ అమ్మాయి పాలిట తను యమదూత! ఉత్తరం ఇచ్చేసి తనదారిన తాను వెళ్ళిపోవాలి!

తండ్రి చావుకబురు తను మోసుకొచ్చాడు. చావు కబురు చల్లగా చెప్పాలంటారు. దీని అర్థం ఏమిటి? తనకు గొంతెండి పోతూవుంది. ఊపిరి కాళ్ళకు పట్టుచిక్కడం లేదు.

ఎవరో కనకయ్య! ఆ కనకయ్య కూతురు శకుంతల! తనకేమిటి సంబంధం? ఉత్తరం అందించి గిరుక్కున తిరిగిపోతే సరి!

కిర్రున శబ్దంచేసి తలుపులు తెరుచుకున్నాయి.

కనకయ్య కూతురు శకుంతల ఓ చేత్తో లాంతరు పట్టుకుని నిల్చునివుంది.

"ఎవరూ?"

వేణు చెవులకు కోకిలకూత వినిపించింది.

బంగారువన్నె శరీరం! అలల్లా లేచి పడుతున్న నొక్కుల జుట్టూ, తుమ్మెదరెక్కల్లా చంపలమీద పడుతున్న ముంగురులూ, వంపులు తిరిగి అమృతాన్ని దాచుకుంటున్న పెదవులూ, మనసుని నిలదీసే యవ్వనపు వంపులూ, హృదయాన్నిబంధించేసౌందర్యం.

వేణు మట్టిబొమ్మలా నిలబడిపోయాడు.

"ఎవరూ?"

"కనకయ్య గారిల్లి దేనా?"

"ఇదే! లోపలకురండి?"

శకుంతల లోపలకు నడిచింది. వేణు మంత్రించినట్టు ఆమెను అనుసరించాడు.

మండువా ఇల్లు. దేముడిగదీ, మరోగదీ తప్ప. అంతా హాలుగానేవుంది. హాల్లో పక్కగావున్న ఒక మంచంమీద యిద్దరు పిల్లలు నిద్రపోతున్నారు.

శకుంతల వాకిలి పక్కగావున్న తన మంచంమీది పక్కను పక్కకు నెట్టింది.

వేణుకూర్చున్నాడు.

"కనకయ్యగారు మీకు ఉత్తరం ఇచ్చారు" ఎలాగో అనగలిగాడు.

"మానాన్న కన్పించాడా? ఎక్కడ?" ఆదుర్దాగా అడిగింది.

"తె....తెనాలి స్టేషన్‌లో...." వేణు కంఠం జీరపోయింది.

"కాపిని మంచినీళ్ళివ్వండి" అన్నాడు.

"అయ్యో! అడగటం మర్చిపోయాను," క్షమించమన్నట్టు అన్నది.

దూలానికి వేలాడుతున్నతాడుకు లాంతరు కట్టి మంచినీళ్ళు తేవడానికి లోపలకువెళ్ళింది.


కొత్తల్లుడలిగాడా—కొత్తకోడలు సిగ్గుపడుతోందా? మావయ్య ఆవేశంగా ఉన్నాడా?—అత్తయ్యకు ఆయాసంగా ఉన్నదా?- అడపడుచు మూతి ముడుచు కూర్చుందా? తాతయ్య కోపంగా ఉన్నాడా?—నాన్నమ్మ నసగడం మానలేదా?

అయితే—

ఇంటిల్లిపాదినీ నవ్వించి కవ్వించే **ప్రభవ** సరికొత్త సుచిత్ర మాస పత్రిక

సంచలన చిత్రనిర్మాత శ్రీ ఎమ్వీయస్ సంచాలకుడిగా,

సంక్రాంతికి ప్రారంభ సంచికగా, డిసెంబర్‌లో అనేకానేక ఆకర్షణలతో సర్వాంగ సుందరంగా వెలువడుతోంది.

**ఆదరించి, అభిమానించి, ఆనందిస్తూ ఆశీర్వదించండి.**

మేనేజింగు పార్టనర్: శ్రీరంగనాయకులు

ఎడిటర్ & పబ్లిషర్: లలితా గోపాలరావు

వివరాలకు : మేనేజర్, 'ప్రభవ' సుచిత్ర మాస పత్రిక,
అరండల్‌పేట, ఏలూరు రోడ్, విజయవాడ-520 002.

ఆ నడకా, ఆ సోయగంచూస్తూ. పాపం ఎంత విషాదవార్త వినబోతుంది! జాలి పడ్డాడు వేణు.

ఉత్తరం పెట్టేసి ఆమెవచ్చే లో లవెళ్ళి పోతే!

ఆమె నీళ్ళుతెచ్చి ఇచ్చింది.

గ్లాసెడునీళ్ళు గటగటా తాగేశా౦

"ఇంకా ఇవ్వమంటారా?"

"వద్దులెండి!"

"మానాన్న తెనాలిలో ఎప్పుడు కన్పించారూ?"

"మధ్యాహ్నం!"

"ఏదండీ ఉత్తరం!" ఉత్తరం తీసుకొని లాంతరు తీసుకొని చదవసాగింది.

వేణు మెదడులోకి రక్తం చిమ్ముతోంది.

"నాన్నా!"

తూలి పడిపోతున్న శకుంతల్ని వేణు ఒక్కదూకులోవెళ్ళి పట్టుకొన్నాడు.

సుడిగాలిలో తెగిపోయిన లత లా ఆమె అతనిచేతుల్లో వాలిపోయింది.

మెల్లగా మంచంమీద పడుకోబెట్టి ముఖం మీద నీళ్ళు చల్లాడు.

ఆమె కొంచెం తేరుకొంది.

"నాన్నా! మమ్మల్ని వదిలిపోతావా నాన్నా! మాకు దిక్కెవరు? నాన్నా!" వెక్కి వెక్కి ఏడుస్తూంది శకుంతల.

"నేను ఉన్నానుగా?" పెదవులదాకా వచ్చి ఆగిపోయింది.

"ఊరుకో! అలా అధైర్యపడితే ఎట్లా? మనిషిని పంపించి వెతికిద్దాం!" అన్నాడు వేణు.

"నిజంగా వెతికిస్తారా? నాన్న లేకపోతే మాకు దిక్కెవరు?" ఏడుస్తూ అన్నది శకుంతల.

"అంతా నేను చూసుకుంటాగా! ఏడవకు!"

"నిజంగా నాన్న తిరిగొచ్చేదాకా ఇక్కడే వుంటారా?"

"ఒట్టి పిచ్చి అమ్మాయిలా వున్నావ్! ఉంటానన్నానుగా!" అని నాలుక కరుచుకున్నాడు.

కాస్సేపటికి శకుంతల పూర్తిగా తేరుకుంది." అమ్మ లేస్తుందేమో! మీరీ మంచం మీద పడుకోండి!"

"అమ్మకు ఒంట్లో ఎలా ఉంది?"

"నాలుగు రోజులనుంచి అసలు లేవడం లేదు."

"రేపు మంచి డాక్టరుకు చూపిద్దాం! ఈ ఊళ్ళో మీకు బంధువులు ఎవరూ లేరూ?"

"లేరు. కొవ్వలిలో మా పెద్దనాన్న కొడుకు ఉన్నాడు. వాళ్ళదీ చితికిపోయిన సంసారమే! ఇక మీరే దిక్కు! చేతిలో చెయ్యి వెయ్యండి నాన్న తిరిగొచ్చేదాకా వెళ్ళననీ, మాకు సహాయంగా ఉంటాననీ...." శకుంతల చెయ్యి చాపింది.

"నా మాటలు నమ్మలేవా!" చేతిలో చెయ్యివేసి కళ్ళలోకి చూశాడు.

శకుంతల కనురెప్పలు బరువుగా కిందకు వాలాయి.

"ఇంతకీ నాన్న బ్రతికే ఉన్నారంటారా?" దిగులుగా అడిగింది.

"మన అదృష్టం!"

మన....మన అనే మాట శకుంతల హృదయాన్ని మీటింది.

వేణుకు అంతదూరంలో శకుంతల చాప వేసుకుని పడుకుంది.

వేణు శకుంతలను చూస్తూ ఆలోచన




ల్లోకి జారిపోయాడు. కలత నిద్ర....ఆ నిద్రలో....ఎన్నో ఎన్నో తియ్యటికలలు.... ఆ కలల్లో శకుంతల....

* * *

ఒక రోజు—

భోజనం చేసి పడకకుర్చీలో మేనువాల్చి పత్రిక చూస్తున్నాడు వేణు.

భార్య తమలపాకులు చిలకలుచుట్టి అందిస్తోంది. ఒక్కొక్కటే అందుకొని నములుతున్నాడు వేణు.

"అక్కాయ్‌! ఉత్తరం వచ్చింది!" శకుంతల తమ్ముడు పరిగెత్తుకొచ్చాడు.

సాంబు చేతిలో ఉత్తరం అందుకున్నాడు వేణు. "అది వాది" అంటూ శకుంతల లాక్కుని లోపలకు వెళ్ళింది పరుగులాంటి నడకతో.

ఉత్తరం అలా లాక్కుని పారిపోయిందేం? వేణు చివ్వునలేచి లోపలకు వెళ్ళాడు.

భర్త వస్తున్న అలికిడి విని శకుంతల ఆదరాబాదరాగా ఉత్తరాన్ని రవికలో దాచేసింది.

"ఎవర్రాశారూ" భార్య ముఖంలో దేన్నో వెతుకుతూ అడిగాడు వేణు.

"నా స్నేహితురాలు!"

"అయితే చూడకూడదా?"

"ఆడవాళ్ళ ఉత్తరాలు ఎక్కడైనా మగవాళ్ళు చూస్తారా ఏమిటి?"

"ఒకవేళ మగవాడే రాసేదేమో?"

శకుంతల ముఖం వెలవెల పోయింది. ఆమె పెదవులు వణికినై! కళ్ళలో నీరు.

వేణు తనమాటలకు నొచ్చుకున్నాడు.

కాని ముఖం ఎందుకలా మారిపోయింది. ఎందుకా భయం?

అతని మనసులో విచిత్ర సంఘర్షణ బయలుదేరింది. అనుమానం ఆదిశేషుడిలా పడగవిప్పి బుసకొట్టింది.

వేదకాలంనుంచీ ఆడవాళ్ళు మగవాళ్ళను మోసం చేస్తూనే వున్నారు. భార్యలు భర్తలకు ద్రోహం చేస్తూనే వున్నారు. తనభార్య కూడా.......

"ఏదీ ఆ ఉత్తరం!" వేణు పిచ్చిగా అరిచాడు.

వేణు ఉత్తరం చదువుతున్నాడు.

పులిముందు నిల్చున్న లేడిలా వణికిపోతూ నిల్చుంది శకుంతల.

"చిరంజీవి శకుంతలకు—దీవించి,

నీ ఉత్తరం అందింది. అంతా కులాసా అని రాసావు. సంతోషం! ప్రస్తుతం అల్లుడు అక్కడే వున్నాడని అనుకుంటాను. అందులో నా సామర్థ్యం ఏముంది? నీ తెలివి తేటలు ఉపయోగించి ఒక ఇంటిదానవైనావు. కనకయ్య కడుపున పుట్టినబిడ్డ తెలివి తక్కువది ఎలా అవుతుంది? ఏదో నెల అని కదూ రాశావు. అయితే మనుమడు నాకు అజ్ఞాతవాసంనుంచి విముక్తిని కలిగిస్తాడన్న మాట! నువ్వు కోరినట్టు పోయిన ఆదివారం బయలుదేరి రాలేకపోయాను. ఎల్లుండిబయలుదేరి వస్తున్నాను. ఆ! మర్చిపోయాను అల్లుడు చాలా మంచివాడని రాశావు. కొడుకు పుడితే వాళ్ళతాతపేరు పెట్టుకోవాలంటున్నాడా? పోనీలే పాపం! నా మనుమడికి వాళ్ళతాతపేరే పెట్టుకోనియ్యిలే! ఆయన ధర్మదాత—దానకర్ణుడూ—అని పేరు పొందాడు. ఇంతకీ పేరు ఎవరిదయితేనేంలే! బుద్ధులు మనవై తేచాలదూ?

సరే! మిగతా విషయాలు నేను వచ్చాక మాట్లాడుకుందాం....

ఇట్లు

మీనాన్న కనకయ్య.

"అమ్మ! కనకయ్యా!" అంటూ వేణు స్థాణువులా నిలబడి పోయాడు. *

